www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

SIDDIPET POWER
TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలుగు రాష్ట్రాల నుండి విడుదలవుతున్న
సంచలన సమాచార దినపత్రిక 'సిద్దిపేట పవర్' తెలుగు దినపత్రికలో
పనిచేయుటకు అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్ లు ఆర్సి ఇంచార్జ్ లు కావలెను

ఆసక్తి ఉన్నవారు వెంటనే సంప్రదించండి

ఫోన్ : 9866338848

సంపుటి: 01 | సంచిక: 23 | హైదరాబాద్ | శనివారం | 12-04-2025 | పేజీలు: 04

## గచ్చిబౌలి భూముల్లో గోల్‌మాల్..
# పదివేల కోట్ల కుంభకోణం

**హెచ్‌సీయు భూముల విషయంలో అతి పెద్ద కుట్ర..**

**కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు**

**కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత విచ్చలవిడిగా విధ్వంసం**



**హైదరాబాద్ ఏప్రిల్ 11(సిద్దిపేట పవర్):**

తెలంగాణలోని గచ్చిబౌలి భూముల్లో ఫైనాన్షియల్ ఫ్రాడ్ జరిగిందని సంచలన ఆరోపణలు చేశారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. దాదాపు రూ.10వేల కోట్ల కుంభకోణానికి కాంగ్రెస్ ప్రభుత్వం తెరతీసిందన్నారు. అటవీ భూమిని అమ్మే అధికారం ప్రభుత్వానికి లేదంటూ ఘాటు విమర్శలు చేశారు.

మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ తాజాగా తెలంగాణభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ..'ఆర్థిక నేరానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెరలేపింది. కాంగ్రెస్ ప్రభుత్వంలో భారీ కుంభకోణాలు జరుగుతున్నాయి. గచ్చిబౌలి భూముల్లో ఫైనాన్షియల్ ఫ్రాడ్ జరిగింది. ఓ బీజేపీ ఎంపీ సహకారంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ స్కాం చేస్తున్నారు. వాల్టా, ఫారెస్ట్ యాక్ట్‌లను

..మిగతా 2లో

## శ్రీధర్ బాబు సీఎం
# పదవికి అర్హుడే.. కానీ తెలివే లేదు

**కొత్త సిఎంగా అందుకు మంత్రి శ్రీధర్ బాబు అర్హుడు**

ఆయనకు అక్రమ వసూళ్ల అలవాటు లేదు
అందుకే అధిష్ఠానం వెనుకడుగు
నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్

2



## కేటీఆర్.. దమ్ముంటే ఎంపీ పేరు బయటపెట్టు..

కేటీఆర్‌కు ఎంపీ ధర్మపురి అర్వింద్ కౌంటర్

2

## టెక్స్ పోర్ట్ యూనిట్ ప్రారంభించిన మంత్రులు

భారతదేశంలో మొట్టమొదటిసారిగా సిరిసిల్లలో టెక్స్ పోర్ట్ యూనిట్ ప్రారంభం

తెలంగాణలో మహిళలకు ఉపాధి నిమిత్తం టెక్స్ పోర్ట్ యూనిట్ ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వం

ఈ మేరకు సుమారు 800 మంది మహిళలకి ఉద్యోగ నియామక పత్రాలు అందజేత

ఉద్యోగ శిక్షణనిచ్చి ట్రైనింగ్ సమయంలో రూ.1000 స్టైఫండ్

శిక్షణ అనంతరం సిరిసిల్లలోనే టెక్స్ పోర్ట్‌లో ఉద్యోగం



2

## అసెంబ్లీలో పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి.



2

**కవిత ప్రతిపాదన అభినందనీయం**

ఆమె పోరాటానికి సీపీఐఎం మద్దతు
రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ



2

## కేటీఆర్ బాంబు తుస్సుమంది!

**అద్దంకి దయాకర్ స్ట్రాంగ్ కౌంటర్**



2

## భూ హక్కుల కోసం చారిత్రాత్మక అడుగులు

భూభారతి చట్టంతో పేదలకు భూమిపై సంపూర్ణ హక్కులు
ఇందిరమ్మ ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రజా సంక్షేమం వైపు దూసుకెళ్తోంది
సీతారామ కాలువ, పోడు భూముల సమస్యలు త్వరలో పరిష్కారం : మంత్రి పొంగులేటి



4

## వర్క్ టూ ఓనర్ పథకం కొనసాగిస్తాం..

పంట నష్ట పోయిన ప్రతి రైతును ఆదుకుంటాం
సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో రైతన్న నేతన్నలకే ప్రాధాన్యతలు
33 వేల కోట్లు రైతు రుణమాఫీ చేశాం : మంత్రి తుమ్మల



2

## కార్మికుల సంక్షేమంలో రాజీలేదు

నేతన్నల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం
వేములవాడ ఆలయానికి నిధుల కేటాయింపుతో ధార్మిక అభివృద్ధికి బాసట
విద్య, పరిశ్రమల పరిరక్షణపై బీఆర్ఎస్‌పై మంత్రి ఘాటు విమర్శలు



2

## అది నిజంగా తెలంగాణ ప్రజల దురదృష్టమే..



2

# కేటీఆర్ బాంబు తుస్సుమంది!

**అద్దంకి దయాకర్ స్ట్రాంగ్ కౌంటర్**

**హైదరాబాద్ ఏప్రిల్ 11(సిద్దిపేట పవర్):**

హెచ్‌సీయూ కంచ గచ్చిబౌలి భూముల వెనకాల రూ.10వేల కోట్ల స్కామ్ కు రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెరలేపిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. ఈ నేపథ్యంలోనే శుక్రవారం కాంగ్రెస్ నేత, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ స్పందించి.. కేటీఆర్‌కు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. కేటీఆర్ బాంబు పేలుస్తాడని చెప్పారని, అయితే కేటీఆర్ తుస్సు బాంబు పేల్చాడని ఆయన సెటైర్లు వేశారు. కేటీఆర్ చేసిన ఆరోపణలు అన్ని అవాస్తవాలేనని, ఎలాంటి ఆధారాలు లేకుండా చెత్త స్టేట్మెంట్లు ఇస్తున్నాడని మండిపడ్డారు. దొంగలే దొంగతనం గురించి చెప్తే ప్రజలు నమ్ముతారా? అని ప్రశ్నించారు. ఎన్ని కష్టాలు వచ్చినా ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కోసం డబ్బు తేవాలని సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే.. ప్రభుత్వాన్ని ఏ విధంగా అభాసుపాలు చేయాలని బీఆర్ఎస్ ప్రయత్నిస్తోందన్నారు. సంక్షేమ పథకాలకు, డెవలప్‌మెంట్ కోసం ప్రభుత్వానికి ఏవిధంగానైనా డబ్బులు రాకుండా చేయడం కోసం బీఆర్ఎస్, బీజేపీలు డ్రామాలు ఆడుతున్నాయని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ స్పష్టం చేశారు.

హెచ్‌సీయూ కంచ గచ్చిబౌలి భూముల విషయంలో రేవంత్ ప్రభుత్వం భారీ కుంభకోణానికి పాల్పడుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శుక్రవారం సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ భూముల వెనకాల రూ.10వేల కోట్ల భారీ స్కామ్‌కు రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెరలేపిందని కేటీఆర్ ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి ఒక బీజేపీ ఎంపీ సహకారంతో ట్రస్ట్ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్ ప్రైవేట్ లిమిటెడ్ అనే బ్రోకర్ కంపెనీతో కుమ్మక్కై హెచ్‌సీయూ భూములు అమ్మాలని చూశారని ఆరోపించారు. నెక్స్ట్ ఎపిసోడ్‌లో ఆ బీజేపీ ఎంపీ పేరు బయట పెడతానని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి ట్రస్ట్ ఇన్వెస్ట్‌మెంట్ అనే కంపెనీకి రూ.170 కోట్లు లంచం ఇచ్చారని, రేవంత్ రెడ్డి ఆర్బీఐ గైడ్‌లైన్స్‌ని కూడా తుంగలో తొక్కారని కేటీఆర్ ఆరోపించారు.



# గచ్చిబౌలి భూముల్లో గోల్‌మాల్..

# పదివేల కోట్ల కుంభకోణం

**మొదటిపేజి తరువాయి**

కాంగ్రెస్ ప్రభుత్వం ఉల్లంఘించింది. రేవంత్ రెడ్డి సర్కార్ కొత్త గోల్‌మాల్‌కు తెర తీసింది.

15 నెలల కాంగ్రెస్ ప్రభుత్వంలో 3D మంత్రాను పెట్టుకున్నారు. HCUలో పర్యావరణ విధ్వంసం, హననం జరుగుతోంది. ఐఎంజీ కుంభకోణంపై ఆనాడు 2014 వరకు ప్రభుత్వం, తర్వాత బీఆర్ఎస్ కొట్లాడింది. ఈ భూముల వెనుక రూ.10వేల కోట్ల కుంభకోణానికి తెరలేపారు. HCU చుట్టూ ఉన్న 400 ఎకరాలు అటవీ భూమి ఉంది. అది అటవీ భూమి అని సుప్రీంకోర్టు ఆదేశాలు స్పష్టంగా ఉన్నాయి. సుప్రీంకోర్టు ఆదేశాలు.. అన్ని రాష్ట్రాల హైకోర్టులకు ఇచ్చింది. 1980 ఫారెస్ట్ యాక్ట్ ప్రకారం అటవీ భూమి తాకట్టు పెట్టడానికి అమ్మేందుకు ప్రభుత్వానికి హక్కు ఉండదు.

పోడు యాక్ట్ ప్రకారం అది అటవీ భూమి అని రేవంత్ రెడ్డికి ముందే తెలుసు. భూమిని అమ్మడానికి ముఖ్యమంత్రి దగ్గరికి బీజేపీ ఎంపీ ఒక ట్రస్ట్ ఇన్వెస్ట్మెంట్ అడ్వైజర్ అనే కంపెనీ బ్రోకర్‌ను తెచ్చారు. ట్రస్ట్ ఇన్వెస్ట్మెంట్ అడ్వైజర్ సంస్థ ద్వారా చట్టాలను, ఆర్బీఐ నిబంధనలను తుంగలో తొక్కారు. మ్యుటేషన్ కాలేదని ప్రభుత్వమే అంటుంది. TGIIC 400 ఎకరాలకు యజమాని కాదు. కేవలం ఒక GO ఆధారంగా TGIIC యజమాని అని ప్రభుత్వం చెబుతోంది. తనది కానీ భూమిని TGIIC తాకట్టు పెట్టే కుట్ర చేసింది.

**బ్రోకర్ ద్వారా కుమ్మక్కై లోన్..**

400 ఎకరాలకు యాజమాన్య పత్రాలు లేవు.. రిజిస్ట్రేషన్ పత్రాలు లేవు. 26.6.2024 GO54 ఒక్కటే ఉంది.. తప్ప ఏమీలేదు. 400 ఎకరాలకు కమిషన్ టైటిల్ కూడా లేదు. కంచెలో గజం విలువ 26900 వందలు ఉంది.. 400 ఎకరాలకు 5239 కోట్ల విలువ మాత్రమే. అక్కడ ఎకరాకు 75 కోట్లకు అమ్మడానికి రెవెన్యూ శాఖ GO విడుదల చేసింది. రూ.5239 కోట్ల విలువైన భూమిని 30,000 వేల కోట్లుగా చిత్రీకరించారు. ప్రభుత్వం.. బ్రోకర్ ద్వారా కుమ్మక్కై బ్యాంకులో లోన్ తెచ్చుకునే ప్రయత్నం చేస్తోంది. రూ.75 కోట్లు అని బ్యాంకుల దగ్గరకు పోయి.. 15కోట్లకు అమ్మే కుట్ర చేశారు. రూ.169 కోట్లు బ్రోకర్‌కు కమీషన్ ఇచ్చారు. కోకాపేటలో భూములను చూపించి 75 కోట్లు ఎకరా అని ప్రభుత్వమే ధర చూపించారు. ఐదు నెలల్లో వ్యాల్యువేషన్ రివైజ్ చేసి 52 కోట్లకు తగ్గించారు. మళ్ళీ మూడోసారి 42 కోట్లకు కుదించారు. రూ.30వేల కోట్లు అని మొదట చెప్పి 16వేల కోట్లకు తగ్గించారు. ఢిల్లీ బ్రోకర్‌కు తనకా పెట్టే ప్రయత్నం చేశారు' అని విమర్శలు చేశారు.

బీకర్ ట్రస్ట్ అండ్ ట్రస్ట్ ఇన్వెస్ట్మెంట్ అడ్వైజర్ సంస్థను ఏ బేసిస్ ప్రకారం ఎంపిక చేశారు?. బీజేపీ ఎంపీ చెప్పారని వడ్డీకి పావుచెరుగా అమ్మే కుట్ర చేశారు. నేను ఉరికే ఆరోపణలు చెయ్యడం లేదు.. దీన్ని వదిలిపెట్టను. RBI గవర్నర్, సెబీ, SFIO, సెంట్రల్ విజిలెన్స్, CBI, మా పార్టీ తరపున ఫిర్యాదు చేయబోతున్నాం. బీజేపీ ఎంపీ పేరు తర్వాత ఎపిసోడ్‌లో బయటపెడతాం. 10 వేల కోట్లకు ప్రభుత్వానిది కానీ భూమిపై ICICI బ్యాంకు లోన్ ఇచ్చారు.

**కేంద్రం స్పందించాలి..**

భూమిని ఫీల్డ్ పై చూడకుండా ICICI బ్యాంక్ ఇచ్చింది. 10వేల కోట్లు ఎక్కడికి పోయాయో ఎవరికి తెలియదు. రైతుభరోసా అన్నారు అది ఇవ్వలేదు. నేను రాసిన లేఖలపై కేంద్రం స్పందించకపోతే ఊరుకోం. ప్రధాన మంత్రి, కేంద్ర ఆర్థిక మంత్రికి తెలియకుండా జరిగింది అనుకుంటున్నా. కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే.. వెంటనే విచారణ మొదలు పెట్టాలి.



సెబీ, సెంట్రల్ విజిలెన్స్, CBI విచారణ మొదలు పెట్టాలి. భూమిని చూడకుండా 10వేల కోట్లు లోన్ బ్యాంకు ఎలా ఇస్తుంది. HMDA భూములు 60వేల కోట్లు అమ్మడానికి ప్లాన్ చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం స్పందించకపోతే కోర్టుకు వెళ్తాం. అవసరం అయితే ప్రధాని కలుస్తాం.. లోక్ సభలో లేవనెత్తుతాం' అని కామెంట్స్ చేశారు.

# కేటీఆర్.. దమ్ముంటే ఎంపీ పేరు బయటపెట్టు..

**హైదరాబాద్ ఏప్రిల్ 11(సిద్దిపేట పవర్):**

హైదరాబాద్ కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన ఆరోపణలపై నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ హాట్ కామెంట్స్ చేశారు. కేటీఆర్‌కు దమ్ముంటే ఆ బీజేపీ ఎంపీ ఎవరో పేరు చెప్పాలని డిమాండ్ చేశారు. బాధ్యతాయుతమైన ప్రతిపక్షంలో ఉంటి అవినీతికి సంబంధించిన విషయాలు తెలిసి కూడా పేర్లు ఎందుకు బయటపెట్టడం లేదని ప్రశ్నించారు. ఇవాళ హైదరాబాద్‌లోని బీజేపీ స్టేట్ ఆఫీస్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. తప్పులన్నీ కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి చేసి ఆరోపణలు మాత్రం బీజేపీపై వేస్తున్నారని మండిపడ్డారు. ఐసీఐసీఐ నుంచి రుణాలు తీసుకుంటే ముందు ఆ బ్యాంక్‌పై విచారణ జరగాలన్నారు. ఇదివరకే హెచ్‌సీయూకు ఇచ్చిన భూములపై అప్పు ఎలా తెస్తారని నిలదీశారు. ఈ విషయంలో కచ్చితంగా విచారణ జరగాలన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ భూములు యూనివర్సిటీ పేరున చేస్తే ఈ అంశం ముగిసిపోతుందన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి కేసీఆర్ ఆ పని చేయలేదని, హెచ్‌సీయూ భూములపై కేటీఆర్, కవితకు మాట్లాడే నైతిక అర్హత లేదన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో అసత్యాల, అబద్ధాల ప్రభుత్వం నడుస్తోందని అర్వింద్ విమర్శించారు. ఈ ప్రభుత్వానికి ఆర్థిక క్రమశిక్షణ లేదని, పరిపాలన జీరో అని దుయ్యబట్టారు. ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చడం లేదని, వాటిని నెరవేర్చాలన్న తపన కూడా ఈ ప్రభుత్వానికి లేదన్నారు. ఏడాదిన్నర పాలనలో ప్రజల దృష్టిని డైవర్ట్ చేసేందుకు హైడ్రా, పుష్ప, కులగణన, హెచ్‌సీయూ మీద పడ్డారు తప్పితే హామీలను అమలు చేయాలనే ప్రయత్నం లేదని విమర్శించారు. కేసీఆర్ చేసిన అప్పులపై రేవంత్‌రెడ్డి మాట్లాడినంత మరెవరూ మాట్లాడలేదని, లక్షల కోట్ల అప్పు ఉందని తెలిసినా ఎందుకు అమలుకాని వాగ్దాలు ఇచ్చారని నిలదీశారు. ప్రగతిభవన్‌లో లంకెబిందెలు ఉండవని, ఫామ్‌హౌస్‌లో ఉంటాయని, దమ్ముంటే అక్కడికి పోవాలని సీఎంకు సవాల్ విసిరారు. నాలుగు పుస్తకాలు చదివినా మీకే ఇంత తెలివి ఉంటే 80 వేల పుస్తకాలు చదివిన కేసీఆర్‌కు లంకె బిందెలు ఎక్కడ పెట్టుకోవాలో తెలియదా అని ప్రశ్నించారు.

కేసీఆర్ పక్కన ఉన్న దొంగలే ఇప్పుడు రేవంత్‌రెడ్డి పక్కన ఉన్నారని అర్వింద్ ఆరోపించారు. కమీషన్లు మింగుడు తప్ప మంత్రులు ఏమి చేయడం లేదని దుయ్యబట్టారు. ప్రభుత్వ తీరు ఇలా ఉంటే ప్రతిపక్షం ఫామ్‌హౌస్‌లో పడుకుందని విమర్శించారు. ప్రజలు ఇంకా ఇబ్బందులు పడాలని.. అప్పుడు బయటకు వస్తానని కేసీఆర్ అనుకుంటున్నారని, కానీ ఇది దొర మనస్తత్వం అని అన్నారు. కేసీఆర్, రేవంత్‌రెడ్డి గజదొంగ గంగన్న, రంగన్నలా తయారయ్యారని సెటైర్ వేశారు. కేసీఆర్ వ్యవస్థలను విధ్వంసం చేస్తే, రేవంత్‌రెడ్డి అందరని భయపెట్టి వసూలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. బీజేపీని తెలంగాణలో అడుగుపెట్టనివ్వమన్న రేవంత్‌రెడ్డి విమర్శిస్తుంటే మరో వైపు మంత్రులు మోడీ చేసిన పనులను ప్రశంసిస్తున్నారన్నారు. పవన్ కల్యాణపై మాట్లాడే అర్హత కవితకు ఉన్నదా..? అని ప్రశ్నించారు.

## శ్రీధర్ బాబు సీఎం పదవికి అర్హుడే..

# కానీ తెలివే లేదు

- కొత్త సిఎంగా అందుకు మంత్రి శ్రీధర్ బాబు అర్హుడు
- ఆయనకు అక్రమ వసూళ్లు అలవాటు లేదు
- అందుకే అధిష్ఠానం వెనుకడుగు
- నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్

**హైదరాబాద్ ఏప్రిల్ 11(సిద్దిపేట పవర్):**

తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మార్చాలని కాంగ్రెస్ హైకమాండ్ ఆలోచిస్తోందని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. శుక్రవారం అర్వింద్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణ కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రి అయ్యే అన్ని అర్హతలు మంత్రి శ్రీధర్ బాబుకు ఉన్నాయని హాట్ కామెంట్స్ చేశారు. పార్టీలోని కొందరు నేతల్లాగా శ్రీధర్ బాబుకు అక్రమ వసూళ్లు చేయడం చేత కాదని.. అందుకే ఆ పార్టీ అధిష్టానం వెనకడుగు వేస్తోందని వ్యాఖ్యనించారు. అక్రమ వసూళ్లకు పాల్పడటం, అధిష్టానానికి మూటలు పంపించడం శ్రీధర్ బాబుకు కూడా తెలిసి ఉంటే.. ఆయనే సీఎం అయ్యేవాడని అన్నారు.

**రేవంత్ జోకర్ అని తేలిపోయింది**

ఎన్నికల ముందు ప్రజలు రేవంత్ రెడ్డిని తురుంఖాన్ అనుకున్నారని.. కానీ ఆయన జోకర్ అని సీఎం అయ్యాకే తేలిపోయిందని అరవింద్ విమర్శించారు. రాష్ట్రంలో బీజేపీకి సీఎం రేవంత్‌రెడ్డి సహకారం ఉందన్నారు. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాకే బీజేపీ రాష్ట్రంలో బలపడిందని చెప్పారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం అనేది ఇక తమ పార్టీ నేతల చేతుల్లోనే ఉందని స్పష్టం చేశారు.





# తెలంగాణ ప్రజల దురదృష్టమే..

**హైదరాబాద్ ఏప్రిల్ 11(సిద్దిపేట పవర్):**

మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్(Bandi Sanjay) నివాళ్లు అర్పించారు. ఈ మేరకు శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. 'మహాత్ములకు నివాళులు అర్పించడమంటే వారి జయంతి, వర్దంతిలను ఘనంగా నిర్వహించుకోవడమే కాదు. వారి ఆశయాలను, ఆకాంక్షలను నెరవేర్చడమనే విషయాన్ని కాంగ్రెస్ పాలకులు గుర్తుంచుకోవాలి' అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. అణచివేతపై తిరుగుబాటుకు కేరాఫ్ అడ్రస్.. బడుగు, బలహీన వర్గాలకు కొండంత ధైర్యం.. మహాత్మా జ్యోతిరావు పూలే. ఏ సమాజమైతే చదువు పరంగా, ఆర్థికంగా ఎదుగుతుందో అప్పుడే ఆ సమాజం అభివృద్ధి చెందుతుందని ఆశించిడమే కాకుండా అందుకోసం చివరిదాకా కృషి చేసిన మహనీయుడు పూలే. ఛత్రపతి శివాజీ మహారాజ్‌ను అభిమానించే జ్యోతిరావు పూలె కుల వివక్షపై అలుపెరగని పోరాటం చేశారు. ఆరోజుల్లోనే వితంతు పునర్వివాహాలు జరపడంతోపాటు బాల్యవివాహాలకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారు. మహిళల చదువు కోసం నిరంతరం పాటుపడ్డారు.

''దీనబంధు'' అనే పత్రికను స్థాపించి బీదల, కార్మికుల సమస్యలను సమాజానికి తెలిసేలా చేశారు. అట్టడుగు వర్గాల్లో విజ్ఞానాన్ని నింపడానికి, పేదలను ఆదుకోవడానికి సర్వస్వం త్యాగం చేసిన మహోన్నతుడు జ్యోతిబా పూలె. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పూలెను గురువుగా ప్రకటించుకున్నారంటే ఆయన గొప్పదనం ఏంటో అర్థమవుతుంది. సతీమణి సావిత్రీబాయి పూలెతో కలిసి విద్యా ఉద్యమాన్ని ప్రారంభించి ఆనాడే ఏకంగా 52 పాఠశాలలను ప్రారంభించి వేలాది మంది పేదలకు అక్షర జ్ఞానాన్ని అందించిన మహనీయుడు జ్యోతిరావు పూలే. స్వాతంత్ర్యంరాని రోజుల్లోనే నిర్బంధాలను, అణిచివేతలను తట్టుకుంటూ అణగారిన వర్గాల ప్రజల జీవితాల్లో వెలుగులు తెచ్చేందుకు జ్యోతిరావు చేసిన కృషి చిరస్మరణీయం.

మన దురదృష్టమేమిటంటే.. జ్యోతిరావు పూలే ఆశయాలకు విరుద్ధంగా తెలంగాణలో పాలన(Congress Govt) సాగుతోంది. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ మిగులు రాష్ట్రంగా ఉంటే నాటి బీఆర్ఎస్, నేటి కాంగ్రెస్ పాలనా పుణ్యమా అని రాష్ట్రాన్ని నిండా అప్పుల్లో ముంచారు. ప్రజలు బిచ్చమెత్తుకునే దుస్థితికి తీసుకొచ్చారని బండి సంజయ్ విమర్శించారు..

# వర్క్ టూ ఓనర్ పథకం కొనసాగిస్తాం..

- పంట నష్ట పోయిన ప్రతి రైతును ఆదుకుంటాం
- సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో రైతన్న నేతన్నలకే ప్రాధాన్యతలు
- 33 వేల కోట్లు రైతు రుణమాఫీ చేశాం : మంత్రి తుమ్మల

**హైదరాబాద్ ఏప్రిల్ 11(సిద్దిపేట పవర్):**



రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటనలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతన్న, నేతన్నలే అగ్ర ప్రాధాన్యం అని స్పష్టం చేశారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం సంకల్పంతో పని చేస్తోందని, రైతన్నలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ఇప్పటికే అనేక నిర్ణయాలు తీసుకున్నామని ఆయన తెలిపారు. గత పదేళ్లలో రాష్ట్రాన్ని విధ్వంసం తాకినప్పటికీ, రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నామని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వం ఇప్పటికే 33 వేల కోట్ల రూపాయల రైతు రుణమాఫీని అమలు చేసినట్లు తెలిపారు. రైతుల భద్రత కోసం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా, ఈ సంవత్సరం జూన్ 2వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా నాణ్యమైన విత్తనాల పంపిణీ ప్రభుత్వమే చేపట్టనుందని వెల్లడించారు. రైతులు అనుమతి లేని కంపెనీల విత్తనాలు, లూజ్ విత్తనాలు తీసుకోకుండా, ప్రభుత్వం అందించే నాణ్యమైన విత్తనాలే వాడాలని సూచించారు. కల్తీ విత్తనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

చేనేత రంగం గుండె చప్పుడు ఆగకూడదని, నేతన్నల కన్నీరు తుడిచేలా ప్రభుత్వం అన్ని శాఖలకూ టెస్కో ద్వారా కొనుగోళ్లను తప్పనిసరి చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి అవసరమైన వస్త్రాలను చేనేత కార్మికుల వద్ద నుంచే కొనుగోలు చేస్తామని, ఈ విధంగా నేతన్నల ఆర్థిక స్థితిని మెరుగుపరచే ప్రయత్నాలు కొనసాగుతాయని చెప్పారు. వర్కర్ టు ఓనర్ పథకాన్ని కొనసాగించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు.

ఇక ఉపాధి అవకాశాల విషయానికి వస్తే, జీవనోపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లిన వారు తిరిగి తమ సొంత రాష్ట్రమైన తెలంగాణకు రావాలన్న ఉద్దేశంతో ఉద్యోగావకాశాలను మెరుగుపరిచే చర్యలు చేపడుతున్నట్లు మంత్రి చెప్పారు. రానున్న నాలుగేళ్లలో తెలంగాణను దేశంలో ప్రథమ స్థానంలో నిలబెట్టేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వమే ఖర్చుపెట్టే సొమ్ముతో కేంద్ర పథకాలు నడుస్తున్నాయన్నారు. అయినా కేంద్రమంతటా తమ ఫోటోలు పెట్టించుకుంటున్నారని, ప్రజల సొమ్ముతో ప్రజలకే మేలు చేయడం జరుగుతోందని తెలిపారు. ఈ పథకాలు ఎవరి వ్యక్తిగత సంపత్తి కాదని, ఇవి ప్రజల హక్కు అన్నారు.

పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఏ మాత్రం నిర్లక్ష్యం చేయదని స్పష్టం చేశారు. ఇప్పటికే పంట నష్టాన్ని అంచనా వేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఒక్కొక్క రైతు గుండెల్లో భరోసా నింపేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

# కార్మికుల సంక్షేమంలో రాజీలేదు

- నేతన్నల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం
- వేములవాడ ఆలయానికి నిధుల కేటాయింపుతో ధార్మిక అభివృద్ధికి బాసట
- విద్య, పరిశ్రమల పరిరక్షణపై బీఆర్ఎస్‌పై మంత్రి ఘాటు విమర్శలు

**హైదరాబాద్ ఏప్రిల్ 11(సిద్దిపేట పవర్):**

మంత్రి శ్రీధర్ బాబు ఇవాళ రాజన్న సిరిసిల్ల జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నేతృత్వంలోని లక్ష్యాలను స్పష్టంగా వెల్లడించారు. సిరిసిల్లను నేతన్నలకి నిలయంగా అభివర్ణిస్తూ, రాష్ట్రంలో చేనేత కార్మికుల బతుకులకు ఉజ్వల భవిష్యత్ అందించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. దేశవ్యాప్తంగా చేనేత రంగానికి గుర్తింపు కల్పించేందుకు ప్రభుత్వం సంకల్పబద్ధంగా పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు.

వేములవాడ ఆలయం గురించి ప్రస్తావిస్తూ, ఇది దేశ నలుమూలల నుండి భక్తులు తరలి వచ్చే పవిత్ర క్షేత్రమని అన్నారు. ఇలాంటి ధార్మిక క్షేత్రాల అభివృద్ధి కోసం నిధులు విడుదల చేయడం ప్రభుత్వ ప్రథమ కర్తవ్యంగా తీసుకుంటోందన్నారు. గత ప్రభుత్వ హయాంలో వాగ్దానాలు చేసి కూడా ఒక్క రూపాయి కూడా ఆలయానికి మంజూరు చేయలేదని విమర్శించారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎలాంటి ప్రకటనలూ లేకుండానే బడ్జెట్‌లో నేరుగా వేములవాడ ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించిందని తెలిపారు.

పరిశ్రమల పరిరక్షణపై మంత్రి ఘాటుగా స్పందిస్తూ, పరిశ్రమల ఆధారంగా జీవనం సాగించే కార్మికులను ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత అన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని, రాజీలేని విధంగా ఆ దిశగా ముందుకు సాగుతున్నామని చెప్పారు.

విద్యా రంగంపై కూడా ఆయన తీవ్రమైన విమర్శలు చేశారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యను పూర్తిగా విస్మరించిందని, విద్యారంగం మునుపటి గొప్పతనాన్ని కోల్పోయిందని అన్నారు. అయితే శాతవాహన విశ్వవిద్యాలయాన్ని స్థాపించిన ఘనత మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వానికే చెందుతుందని గుర్తు చేశారు.

బీఆర్ఎస్ నాయకులపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తూ, అపనిందలు, తప్పుడు ప్రచారాలు చేయడం వారికి అలవాటైపోయిందని మంత్రి ఆరోపించారు. హైద్రాబాద్ యూనివర్సిటీ భూముల విషయాన్ని ప్రస్తావిస్తూ, నగర మధ్యలో ఏనుగులు తిరుగుతాయా అంటూ తప్పుడు ఆరోపణలు చేసి ప్రజల్లో భ్రమలు సృష్టించారని పేర్కొన్నారు. తమ ప్రభుత్వ ధ్యేయాలు చాలా స్పష్టంగా ఉన్నాయనీ, సాగునీరు, తాగునీరు, విద్య, వైద్యం, నేతన్న సంక్షేమం, ధార్మిక క్షేత్రాల అభివృద్ధి వంటి అంశాలపై కేంద్రీకరించి పాలన సాగిస్తామని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా పాలన సాగిస్తున్నామని తెలిపారు.

# అసెంబ్లీలో పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి..

**హైదరాబాద్ ఏప్రిల్ 11(సిద్దిపేట పవర్):**

అసెంబ్లీలో మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేసే వరకు తమ పోరాటం కొనసాగుతుందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. కార్వాన్‌లో పూలే జయంతి వేడుకల్లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. నెక్లెస్ రోడ్డు పరిసరాల్లో పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ యోచనను స్వాగతిస్తున్నాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ట్యాంక్ బండ్‌పై కాసేపటి క్రితం విగ్రహ ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారని తెలిసింది. కానీ పూలే విగ్రహాన్ని అసెంబ్లీలో కూడా ఏర్పాటు చేయాలి. అసెంబ్లీలో పూలే విగ్రహం ఏర్పాటు చేసే వరకు పోరాటం కొనసాగుతుంది అని కవిత స్పష్టం చేశారు.

తెలంగాణ జాగృతి సామాజిక న్యాయం కోసం పోరాటం చేస్తున్న సంస్థ. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే దీక్ష చేసి అసెంబ్లీలో అంబేద్కర్ విగ్రహాన్ని సాధించుకున్నాం. అసెంబ్లీ పాస్ చేసిన బీసీ బిల్లులను కేంద్రం ఆమోదించేలా రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలి. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలి. 42 శాతం రిజర్వేషన్ల సాధన యుద్ధం ఇక్కడ ఆగదు.. ఢిల్లీ వరకు వెళ్తుంది. కులగణన సరిగ్గా జరగలేదని అనేక మంది ఫిర్యాదులు చేశారు. తమ వివరాలు సేకరించలేదని లక్షలాది కుటుంబాలు చెబుతున్నాయి. కాబట్టి కులగణన వివరాలను గ్రామాల వారీగా బహిర్గతం చేయాలి. ఇవన్నీ న్యాయమైన డిమాండ్లు... ప్రభుత్వం కచ్చితంగా పరిగణలోకి తీసుకోవాలి అని కవిత పేర్కొన్నారు.

# టెక్స్ పోర్ట్ యూనిట్ ప్రారంభించిన తెలంగాణ మంత్రులు

**హైదరాబాద్ ఏప్రిల్ 11(సిద్దిపేట పవర్):**

రాజన్న సిరిసిల్లా జిల్లాలో టెక్స్ పోర్ట్ యూనిట్ ప్రారంభం అయింది. టెక్స్ పోర్ట్ యూనిట్ ప్రారంభించారు తెలంగాణ రాష్ట్ర మంత్రులు తుమ్మల, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్. బారతదేశంలో మొట్ట మొదటిసారిగా సిరిసిల్లలో టెక్స్ పోర్ట్ యూనిట్ ప్రారంభం అయింది. తెలంగాణలో మహిళలకు ఉపాధి నిమిత్తం టెక్స్ పోర్ట్ యూనిట్ ప్రారంభించింది రాష్ట్ర ప్రభుత్వం.

ఈ మేరకు సుమారు 800 మంది మహిళలకి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు మంత్రులు తుమ్మల, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్. ఉద్యోగ శిక్షణనిచ్చి ట్రైనింగ్ సమయంలో రూ.1000 స్టైఫండ్ ఇవ్వనున్నారు. శిక్షణ అనంతరం సిరిసిల్లలోనే టెక్స్ పోర్‌ట్‌లో ఉద్యోగం లభించనుంది.

# కవిత ప్రతిపాదన అభినందనీయం

- ఆమె పోరాటానికి సీపీఐఎం మద్దతు
- రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

**హైదరాబాద్ ఏప్రిల్ 11(సిద్దిపేట పవర్):**

తెలంగాణ అసెంబ్లీ ఆవరణలో మహాత్మ జ్యోతి రావు పూలే విగ్రహం ఏర్పాటు కోసం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేస్తున్న పోరాటానికి సీపీఐఎం పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ విషయాన్ని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ తెలిపారు. పూలే విగ్రహాన్ని అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు చేయాలన్న ఎమ్మెల్సీ కవిత ప్రతిపాదన అభినందనీయమన్నారు. తెలంగాణ జాగృతి, ఎమ్మెల్సీ కవిత పోరాటానికి పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. కుల అసమానతలను నిర్మూలించకుండా దేశం అభివృద్ధిలో ముందుకు వెళ్లదని తన అభిప్రాయాన్ని స్పష్టం చేశారు.






# పూలే జయంతి వేడుకల్లో ప్రోటోకాల్ రగడ

- ఫ్లెక్సీ పై ఎంపీ రఘునందన్ రావు ఫోటో లేక పోవడంపై బీజేపీ BC నేత జిల్లా ఉపాధ్యక్షులు కొత్తపల్లి వేణుగోపాల్ అభ్యంతరం...





**సిద్దిపేట పవర్:** మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకల్లో ప్రోటోకాల్ రగడ చోటు చేసుకుంది. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని విపంచి కళానిలయంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు అధికారంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు ఫోటో లేక పోవడంపై బీజేపీ నాయకులు అభ్యంతరం తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ఫోటోలు పెట్టి ఎంపీ రఘునందన్ రావు ఫోటో ఫ్లెక్సీలో ఎందుకు పెట్టలేదని జిల్లా అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ ను బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కొత్తపల్లి వేణుగోపాల్, బీజేపీ నాయకులు గుండ్ల జనార్దన్, కనకరాజు, శ్రీనివాస్ తదితరులు నిలదీసి నిరసన వ్యక్తం చేశారు. స్పందించిన అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ ఘటన పై విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని హామీ నిచ్చినప్పటికి బీజేపీ నాయకులు శాంతించలేదు. పూలే జయంతి వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో ఎంపీ రఘునందన్ రావు ఫోటో ఏర్పాటు చేయక పోవడంపై నిరసన తెలుపుతూ సమావేశ మందిరం నుంచి వెళ్లి పోయారు.....







## తెండు ఆకులకోసం వెళ్లి అడవిలో తప్పిపోయిన మహిళలు..

- ఆరుగంటలు శ్రమించి రక్షించిన పోలీసులు

**సిద్దిపేట పవర్:** ఉత్కంఠకు తెరపడింది. తెండు ఆకులు సేకరించేందుకు అడవిలోకి వెళ్లి తప్పిపోయిన నలుగురు మహిళలు సురక్షితంగా ఇంటికి చేరారు. దాదాపు ఆరు గంటల పాటు అడవిని మొత్తం జల్లెడ పట్టిన పోలీసులు చివరికి తప్పిపోయిన మహిళల్ని గుర్తించి శుక్రవారం ఉదయం గ్రామానికి తీసుకొచ్చారు. ఈ ఘటన నిర్మల్ జిల్లా కప్పనపల్లి గ్రామంలో చోటు చేసుకుంది.గ్రామానికి చెందిన నలుగురు మహిళలు రాజుల రాధ, కంబాల లింగవ్వ, గట్టుమేడి లక్ష్మి, బత్తుల సరోజ గురువారం ఉదయం తెండు ఆకుల కోసం సమీపంలోని అడవిలోకి వెళ్లారు. సాయంత్రం అయినా వాళ్లు ఇంటికి తిరిగి రాలేదు. దీంతో ఆందోళన చెందిన గ్రామస్థులు వారి కోసం అడవిలో గాలించగా ఎక్కడా వారి జాడ కనపడలేదు. దీంతో వారు చివరికి పోలీసులను ఆశ్రయించారు. రంగంలోకి దిగిన 50 మంది పోలీసు సిబ్బంది అడవిని మొత్తం జల్లెడపట్టారు. డ్రోన్ కెమెరాలు, సెల్‌ఫోన్ సిగ్నల్ ట్రాకింగ్ పద్ధతులను ఉపయోగించి ఆరు గంటల పాటూ వారి కోసం తీవ్రంగా గాలించారు. ఏఎస్పీ రాజేష్ మీనా పర్యవేక్షణలో ఈ రెస్క్యూ ఆపరేషన్ సాగింది. నలుగురు మహిళల్లో ఇద్దరి వద్ద సెల్‌ఫోన్‌లు ఉన్నప్పటికీ కనెక్టివిటీ సమస్య కారణంగా ట్రాక్ చేయడం పోలీసు బృందాలకు కష్టతరంగా మారింది. అడవిలోకి వెళ్లిన ఆ మహిళలు దారి తప్పి ఎటు వెళ్లాలో తెలియక దిక్కుతోచని స్థితిలో ఉండిపోయారు. అటూ ఇటూ తిరుగుతూ ఉండగా.. అర్ధరాత్రి తర్వాత ఓ ఫోన్‌కు సిగ్నల్ వచ్చింది.

## ప్రారంభమైన సలేశ్వరం జాతర



**సిద్దిపేట పవర్:** నల్లమల అడవుల్లో సాగించే ప్రయాణం ఆద్యంతం ఆహ్లాదకరం.. ఎత్తయిన కొండలు.. లోయలు.. పక్షుల కిలకిలరావాలు.. దట్టమైన అటవీ ప్రాంతాన్ని దాటుకుంటూ సాగించే ప్రయాణంలో అనేక అనుభూతులుంటాయి. చెంచులే పూజారులుగా జరిపే నాగర్‌కర్నూల్ జిల్లా నల్లమల అడవుల్లోని సలేశ్వరం ఉత్సవాలు శుక్రవారం ఉదయం ప్రారంభమయ్యాయి. దారిపొడవునా అటవీ అందాలు, ప్రముఖ శైవ క్షేత్రాలు, కనువిందు చేసే జలపాతాలు, అనేక రకాల వన్యప్రాణులు యాత్రికులను ఇట్టే కట్టిపడేస్తాయి. నల్లమల కొండపై నుంచి జాలువారే జలపాతాలు.. పచ్చదనంతో నిండిన కొండలు.. కోనలు.. లోయలు.. గుహలు.. ఎటుచూసినా ప్రకృతి రమణీయతే.. ఇంతటి ఆహ్లాదకరమైన వాతావరణంలో లింగమయ్య కొలువుదీరడం నల్లమల వాసుల పుణ్యమని చెప్పొచ్చు. చెంచుల కులదైవం లింగమయ్య (పరమశివుడు) దర్శనం పూర్వజన్మ సుకృతం.. సలేశ్వరం జాతర ఈ నెల 5వ తేదీ నుంచి 7వ తేదీ వరకు మూడు రోజుల పాటు కొనసాగుతుంది. ఉగాది తరువాత తొలి పౌర్ణమికి జాతర మొదలవుతుంది. సలేశ్వరం లింగమయ్య దర్శనానికి ఉమ్మడి జిల్లాతోపాటు తెలంగాణ, ఏపీ, కర్ణాటక, తమిళనాడు నుంచి భక్తులు లక్షలాదిగా తరలివస్తారు. ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు భక్తులకు అడవిలోకి అనుమతించనున్నారు. ఉత్సవాలకు సంబంధించి అధికారులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. దారిపొడవునా భక్తుల రద్దీ అధికంగా ఉంటుంది. దాతలు ఉచిత అన్నదాన శిబిరాలు, చలివేంద్రాలు, వసతి ఏర్పాటు చేస్తారు. పిల్లల నుంచి వృద్ధుల వరకు స్వామి దర్శనానికి వస్తుంటారు.

## ఎల్లమ్మ దేవాలయ అభివృద్ధి కి రూ.51,111ల ఆర్థిక సహాయం

**సిద్దిపేట పవర్:** :నంగునూరు లోని ఎస్సీ కాలనీలో ఎల్లమ్మ దేవాలయ అభివృద్ధికి తన వంతు సహాయంగా కాంగ్రెస్ నాయకుడు, ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మన్ చక్రధర్ గౌడ్ రూ.51, 111ల విరాళం అందించారు. ఈ మేరకు శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నంగునూరు మండల ఉపాధ్యక్షుడు గోనెపల్లి శివప్రసాద్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు దేవులపల్లి కనకయ్య, దేవులపల్లి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## భారత రాజ్యాంగం బలహీన వర్గాలకు ఆరో ప్రాణం




**సిద్దిపేట పవర్:** భారత రాజ్యాంగం బలహీన వర్గాలకు ఆరో ప్రాణమని టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి పేర్కొన్నారు. శుక్రవారం గట్ల మల్యాల, సంతోష్ నగర్ లలో పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రను కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గం ఇంచార్జి పూల హరికృష్ణ ప్రారంభించారు. పాదయాత్ర ఇంచార్జులు బొమ్మల యాదగిరి, పయ్యావుల ఎల్లం యాదవ్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు పూజల గోపి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలతో కలిసి పాదయాత్ర ర్యాలీ నిర్వహించారు. అనంతరం విలేకరుల తో మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం పది సంవత్సరాల నుండి రాజ్యాంగాన్ని మార్చాలని కుట్రలు చేస్తోందని తెలిపారు. ఈ కుట్రలకు రాహుల్ గాంధీ అడ్డుకట్ట వేశారని చెప్పారు. రాహుల్ గాంధీకి ప్రజల మద్దతు ఇవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, తప్పెట శంకర్, అచ్చిన సత్తయ్య, గాండ్ల రమేశ్, తిప్పని రమేశ్, కర్ణ కంటి రవీంద్రాచారి, చెలికాని యాదగిరి, బాగు శ్రీకాంత్, అనరాజు నాగరాజు, గౌరబోయిన సంపత్ కుమార్, ముస్త్యాల యాదగిరి, గోనెపల్లి శివ గౌడ్, మాటూరి మల్లేశం గౌడ్, కసుంబ రాజేశం, దండ్ల కొమురవెల్లి, దండ్ల సంపత్, వెంకటేశ్ రాగుల మైసయ్య, సాయి శ్యామ్, రాగుల కృష్ణ, కరెడ్ల వెంకట్ రెడ్డి, దాసరి కిషన్, చేర్యాల బాలయ్య, తుపాకుల శ్రీనివాస్, ఆరెపల్లి సురేశ్, చల్ల శ్రీనివాస్ రెడ్డి, ఇమ్రాన్, బస్వరాజు రాములు, శేఖర్ రెడ్డి, రజినీకాంత్, సాగర్, బడే సాంబయ్య, మహిళలు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిబా పూలే



**సిద్దిపేట పవర్:** అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన మహనీయుడు మహాత్మా జ్యోతిబా పూలే అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. శుక్రవారం మహాత్మ జ్యోతిబా పూలే 199వ జయంతిని పురస్కరించుకొని సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సమీపంలో ఉన్న మహాత్మ జ్యోతిబా పూలే విగ్రహానికి టీజీఐఐసీ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ లతో కలిసి పూలమాలలు వేసి ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. మహాత్మ జ్యోతిబా పూలే సమాజంలో అనగారిన వర్గాలు అభ్యున్నతికి జీవితాన్ని అంకితం ఇచ్చిన మహా నాయకుడు అన్నారు.

ఆయన ఆడపిల్లల చదువు కోసం తన జీవితాన్ని అంకితం చేశాడన్నారు. సత్యశోధక సమాజం ద్వారా నిరుపేదలకు వివాహాలు జరిపించాడన్నారు. ఎన్నో పాఠశాలలు వసతి గృహాల ద్వారా అనేకమంది విద్యార్థుల జీవితాల్లో వెలుగును నింపిన మహనీయుడన్నారు. మహిళా విద్యకు ఆంధ్రుడు పూలే అన్నారు. ఆయన చూపిన మార్గమే ఈనాటి అభివృద్ధికి మూలాధారంగా నిలుస్తుందన్నారు. సత్యమేవ జయతే నినాదంతో సమ సమాజ నిర్మాణం కోసం పాటుపడిన మహనీయుడు మహాత్మ జ్యోతిబా పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు చంద్రశేఖర్, మాధురి, వివిధ శాఖల జిల్లా అధికారులు, కుల సంఘాల ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## సామాజిక సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే

**సిద్దిపేట పవర్:** మహాత్మా జ్యోతిరావు పూలే సామాజిక సమానత్వం కోసం ఎంతో కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త అని సిద్దిపేట జిల్లా బీసీ సంఘ నాయకుడు వాసర యాదమల్లు, మాలమహానాడు నాయకులు అల్లిబిల్లి నర్సింగ్ రావు అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని శుక్రవారం నంగునూరు మండలం మగ్ధుంపూర్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని తెలిపారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బట్ట బాలరత్నం, అచ్చిన మల్లయ్య, జాప రాంచంద్రం, పలారపు పరమేశ్వర్ రెడ్డి, బర్మ రాజు, బెండల రాజలింగం, బట్ట శ్రీనివాస్, బట్ట వెంకటేశ్, మయోజు మల్లేశం, బట్ట కనకయ్య, కొత్త మల్లయ్య, వేములవాడ రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ప్రభుత్వంలో భూ హక్కుల కోసం చారిత్రాత్మక అడుగులు

- భూభారతి చట్టంతో పేదలకు భూమిపై సంపూర్ణ హక్కులు
- ఇందిరమ్మ ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రజా సంక్షేమం వైపు దూసుకెళ్తోంది
- సీతారామ కాలువ, పోడు భూముల సమస్యలు త్వరలో పరిష్కారం : మంత్రి పొంగులేటి



**సిద్దిపేట పవర్:** రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటనలో మాట్లాడుతూ, ఇందిరమ్మ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అంకితమై పనిచేస్తోందని పేర్కొన్నారు. ప్రగతి భవన్‌ను జ్యోతి రావు పూలే భవనంగా మార్చిన ఘనత కూడా ఈ ప్రభుత్వానిదేనని అన్నారు. ఇది ప్రజలకు గౌరవం ఇచ్చే ముఖ్యమైన చిహ్నంగా నిలుస్తుందన్నారు.గత ప్రభుత్వ హయాంలో ధరణిలో చోటుచేసుకున్న అవకతవకలన్నీ సరి చేయడం కోసం కొత్త భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని తెలిపారు. ఈ చట్టాన్ని తీసుకురావడమే కాకుండా, మూడు నెలలు కూడా పూర్తవకముందే దానికి సంబంధించిన విధానాలు రూపొందించడంలో ప్రభుత్వం చూపిన వేగాన్ని మంత్రి వివరించారు. అంబేడ్కర్ జయంతి రోజున శిల్పారామంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా భూభారతి చట్టాన్ని ప్రజలకు అంకితం చేయనున్నట్లు వెల్లడించారు. పేదవారు సంపాదించిన భూమిపై సంపూర్ణ హక్కులు కల్పించేలా ఈ చట్టాన్ని రూపొందించామని, ఇది చరిత్రలో నిలిచిపోతుందని ఆయన చెప్పారు. గత పదేళ్లలో అనేక భూసంబంధిత ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజల అవసరాల్ని దృష్టిలో పెట్టుకొని ఈ చట్టం రూపొందించబడిందని పేర్కొన్నారు. ఒక్క గజం భూమికి కూడా భద్రత కల్పించేలా భూభారతిలో ఏర్పాట్లు చేసినట్టు చెప్పారు.గత ప్రభుత్వ హయాంలో 8.19 లక్షల కోట్లు అప్పు చేసి, నాయకులు ఫామ్ హౌస్‌లలో విశ్రాంతి తీసుకున్నారని విమర్శించారు. మరోవైపు, కాంగ్రెస్



## మహాత్మా జ్యోతిరావ్ పూలే బాటలో ముందుకు సాగుదాం!!

- స్థానిక 16 వార్డ్ కౌన్సిలర్ బర్ల మల్లికార్జున్ ముదిరాజ్

**సిద్దిపేట పవర్:**సామాజిక కార్యకర్తగా, సంఘ సంస్కర్తగా, వర్ణ వివక్షకు వ్యతిరేక పోరాటానికి బాటలు వేసిన క్రాంతి కారుడు పూలే అని వార్డ్ కౌన్సిలర్ బర్ల మల్లికార్జున్ స్మరించుకున్నారు.వివక్ష లేని సమానత్వ సమాజం కోసం జీవితాంతం శ్రమించిన గొప్ప సామాజిక తత్వవేత్త జ్యోతిబా పూలే అని కొనియాడారు.సామాజిక కార్యకర్తగా, సంఘ సంస్కర్తగా, వర్ణ వివక్ష వ్యతిరేక పోరాటానికి బాటలు వేసిన దార్శనికులు మహాత్మా జ్యోతిరావ్ గోవింద్ రావ్ పూలే..దళిత, బహుజన జనోద్ధరణ కోసం జీవితకాలం పూలే చేసిన కృషి భారత సమాజంలో విప్లవాత్మక మార్పులకు బాటలు వేసిందన్నారు. ఈకార్యక్రమంలో అడ్వకేట్ తాటికొండ రమేష్, బాబురావు. పత్రి యాదగిరి దుర్గ ప్రసాద్. భరత్. కిరణ్. సుమన్. శ్రీహరిరాజు మోహన్..సత్తయ్య పాల్గొన్నారు

## వీధి కుక్కదాడిలో చిన్నారికి గాయాలు

వీధికుక్క దాడిలో చిన్నారికి గాయాలయ్యాయి. గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలోని చంద్రారెడ్డిగార్డెన్ సమీపంలో నివాసముంటున్న దేవునూరి ప్రభాకర్, మంజుల దంపతుల కూతురు పూజశ్రీ అనే చిన్నారి ఆరుబయట ఆడుకుంటుండగా వీధికుక్క దాడి చేయడంతో తీవ్రంగా గాయపడింది.
దీం చిన్నారి తల్లిదండ్రులు స్థానిక పీహెచ్‌సీకి తరలించి వైద్యం చేయించారు. కాగా, మున్సిపాలిటీ కేంద్రంలో వీధికుక్కల బెడద అధికంగా ఉందని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీ అధికారులు స్పందించి వీధికుక్కల బెడద నుంచి రక్షించాలని కోరుతున్నారు.



## ఎల్లమ్మ దేవాలయ అభివృద్ధి కి రూ.51,111ల ఆర్థిక సహాయం అందించిన చక్రధర్ గౌడ్

**సిద్దిపేట పవర్** ;నంగునూరు లోని ఎస్సీ కాలనీలో ఎల్లమ్మ దేవాలయ అభివృద్ధికి తన వంతు సహాయంగా కాంగ్రెస్ నాయకుడు ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మన్ చక్రధర్ గౌడ్ రూ.51,111ల విరాళం అందించారు.ఈ మేరకు శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులకు అందించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నంగునూరు మండల ఉపాధ్యక్షుడు గోనెపల్లి శివప్రసాద్ గౌడ్ ఆలయ కమిటీ సభ్యులు దేవులపల్లి కనకయ్య దేవులపల్లి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ లో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు ఖాయం

- సంచలన వ్యాఖ్యలు చేసిన ఎంపీ రఘునందన్ రావు



**సిద్దిపేట పవర్ ;** తెలంగాణ లో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని మెదక్ ఎంపీ రఘునందన్ రావు సంచలన వాక్యాలు చేశాడు. శుక్రవారం సిద్దిపేట పట్టణంలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ, పట్టబద్రుల ఎమ్మెల్సీ అభినందన సభ కు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ వాజపేయి అద్వాని కాలంలో కేవలం ఇద్దరి ఎంపీలు మాత్రమే ఉన్నారని అవహేళన చేసిన కాంగ్రెస్ పార్టీ నేడు దేశంలో కేవలం మూడు రాష్ట్రాల్లో మాత్రమే ఉందన్నారు. కొద్ది రోజుల్లో ఆ రాష్ట్రాల్లో సైతం బిజెపి ప్రభుత్వం ఏర్పడుతుందని సంచలన వ్యాఖ్యలు చేశారు.

పది సంవత్సరాలు అధికారంలో ఉండి హెచ్సియు భూములను టీఎన్జీవోస్ ఉద్యోగుల తో పాటు, సెక్రటేరియట్ ఉద్యోగులకు అప్పనంగా కేటాయించి, 18 ఎకరాల్లో రోడ్డు కోసం చెట్లను నరికించి, ఇప్పుడు అధికారం పోగానే ఆ భూముల వ్యవహారంలో మాజీ మంత్రి కేటీఆర్ సన్నాయి నొక్కుడు నొక్కుతున్నారని బిజెపి ఎంపీ రఘునందన రావు అన్నారు. శుక్రవారం సిద్దిపేట పట్టణంలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ పట్టభద్రుల ఎమ్మెల్సీ లో అభినందన సభకు ఏమ్మెల్సీ అభ్యర్థులు మల్కా కొమురయ్య, అంజిరెడ్డి, జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ తో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీని బదనం చేసేందుకే కేటీఆర్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, కాంగ్రెస్, బిజెపి పార్టీలు ఒకటేనని చెబుతూ, ఆ భూముల వ్యవహారంలో ఒక ఎంపీ హస్తం ఉందని ఆయన చెప్పడం సిగ్గుచేటు అన్నారు. నిజంగా ఆధారాలు ఉంటే బయటపెట్టాలని, తప్పుడు ఆరోపణలు చేయవద్దని అన్నారు. నిజానికి బిఆర్ఎస్, కాంగ్రెస్ లవి, అభివక్త కవలలు వీణా వాణిల లాంటి ఫేవికాల్ బంధం అన్నారు. వాజ్పేయి, అద్వానీల కాలంలో కేవలం ఇద్దరి ఎంపీలు మాత్రమే ఉన్నారని అవహేళన చేసిన కాంగ్రెస్ పార్టీ, నేడు దేశంలో కేవలం మూడు రాష్ట్రాల్లో మాత్రమే ఉందని, కొద్ది రోజుల్లోనే ఆ రాష్టాలలో సైతం బిజెపి రాబోతుందన్నారు. దేశంలో 15 నెలల్లో ప్రజల్లో ఇంతగా బదనమైన పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని, ఆ పార్టీ ఎక్కువ రోజులు ఉండదని అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత సిద్దిపేట జడ్పీ చైర్మన్ తో పాటు, సిద్దిపేట మున్సిపాలిటీని సైతం కైవసం చేసుకుంటామని అన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో బిజెపి విశ్వ గురువుగా ఎదుగుతుందని, ప్రపంచానికి ఏం అవసరం ఉన్నా ఏ దేశానికి ఏం కావాల్సి ఉన్నా ఇండియా అని అడుగుతున్నారన్నారు. అంతకుముందు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమరయ్య, పట్టబద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డిలు మాట్లాడుతూ కాంగ్రెస్ కంచుకోటలో బిజెపి అభ్యర్థులుగా తమను గెలిపించినందుకు ధన్యవాదాలు తెలిపారు. నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉంటూ సమస్యలపై పోరాడుతామన్నారు. తమ కోసం కష్టపడ్డ కార్యకర్తల కోసం వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కష్టపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో నరేష్, విబిషన్, జనార్దన్, పద్మ పాల్గొన్నారు..

## బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే

- బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్



**సిద్దిపేట పవర్ ;** బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అని బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ అన్నారు.జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా శుక్రవారం సిద్దిపేటలో పార్టీ నాయకులతో కలిసి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బైరి శంకర్ మాట్లాడుతూ అసమానతల తొలగింపు ,స్త్రీ విద్య అభివృద్ధి కోసం జ్యోతిబాపూలే చేసిన కృషి అభినందనీయం అన్నారు.బాల్య వివాహాలు కట్టడి చేసి సామాజిక మార్పుకు నాంది పలికిన మహనీయుడు అని కొనియాడారు.అంటరానితనాన్ని రూపుమాపడానికి కృషి చేసిన సామాజిక సంస్కర్త,నిత్య స్పూర్తి ప్రదాత జ్యోతిబాపూలే అని కీర్తించారు.కార్యక్రమంలో బిజెపి నాయకులు కొత్తపల్లి వేణుగోపాల్, కోడూరి నరేష్,గుండ్ల జనార్ధన్,బాసం గారి వెంకట్, గోనె మార్కండేయులు,పద్మ,సురేష్,,సంతోష్,శ్రీనివాస్,కనకరాజు, శ్రీనివాస్ రెడ్డి,యాదన్ రావు తదితరులు పాల్గొన్నారు.



## లక్షలాదిగా తరలివెళ్దాం..

**సిద్దిపేట పవర్ ;** బీఆర్ఎస్‌రజతోత్సవ సభకు పాలకుర్తి నియోజకవర్గం నుంచి లక్షలాదిగా తరలివెళ్లి విజయవంతం చేద్దామని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పిలుపునిచ్చారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలకేంద్రంలోని సాయి గార్డెన్, జనగామ జిల్లా కొడకండ్ల మండలకేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించిన రజతోత్సవ సభ సన్నాహక సమావేశాల్లో ఎర్రబెల్లి పాల్గొని నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. సభను విజయవంతం చేయడం ప్రతి కార్యకర్త బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. కేసీఆర్ చేసిన మంచి పనులే పార్టీకి శ్రీ రామరక్ష అని, ప్రజలు బీఆర్ఎస్ సర్కారునే మళ్లీ కోరుకుంటున్నట్టు స్పష్టంచేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటుతుందని చెప్పారు.

## కొండపోచమ్మ హుండీ ఆదాయం రూ. 8,01,105

**సిద్దిపేట పవర్ ;** మండలంలోని తీగుల్ నర్సాపూర్ ప్రసిద్ధ కొండపోచమ్మ దేవాలయ హుండీని దేవాదాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో శుక్రవారం లెక్కించారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులు వివిధ కానుకలను హుండీలో వేసి ముడుపులు చెల్లించుకున్నారు. 59 రోజులకుగాను హుండీ లెక్కింపు చేపట్టగా హుండీ ఆదాయం రూ. 8,01,105 వచ్చినట్లు సిద్దిపేట దేవాదాయ శాఖ డివిజన్ ఇన్‌స్పెక్టర్ విజయలక్ష్మి, ఆలయ ఈవో రవికుమార్ తెలిపారు. అమ్మవారికి హుండీ ద్వారా వచ్చిన ఆదాయాన్ని అమ్మవారి బ్యాంకు ఖాతాలో జమ చేసి ఆలయ అభివృద్ధికి వినియోగించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రజిత రమేశ్, ధర్మకర్తలు చెక్కల నరేశ్, సిబ్బంది మహేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, కనకయ్య, హరిబాబు, పూజారులు మల్లయ్య, లక్ష్మణ్, కొండయ్య, తిరుపతి, గోవర్ధన్ తదితరులు ఉన్నారు.

## అకాల వర్షా లతో నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం చెల్లిస్తాం..

- రాష్ట్రవ్యాప్తంగా 24 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగింది
- వడగళ్ల వానతో నష్టపోయిన రైతులను ఆదుకుంటాం
- - రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, తుమ్మలనాగేశ్వరరావు,



**సిద్దిపేట పవర్ ;** అకాల వర్షాలతో నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం చెల్లిస్తామని రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని నంగునూరు మండలం మండలం ముంద్రాయి, వెంకటాపూర్ గ్రామాలలో వడగళ్ల వానతో నష్టపోయిన గ్ర పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పంట నష్టం జరిగిన వివరాలను రైతులు మంత్రులకు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ... అకాల వర్షాలతో పంట నష్టపోవడం దురదృష్టకరమని అన్నారు. మూడు రోజులుగా కురిసిన అకాల వర్షం, రాళ్ల వాన మూలంగా వివిధ పంటలకు తీవ్ర నష్టం జరిగిందని అన్నారు. నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుందని అన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ లు పంట నష్ట వివరాలను పరిశీలించి వెంటనే నివేదిక అందజేయాల్సిందిగా ఆదేశించామన్నారు. సిద్దిపేట జిల్లాలో పంటలకు ఎక్కువ నష్టం జరిగిందని, తర్వాత సిరిసిల్లలో జరిగిందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 24 వేల ఎకరాల్లో నష్టం జరిగిందని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ పంట నష్టపోయిన ప్రతిరైతును ఆదుకుంటామని తెలిపారు.జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి మాట్లాడుతూ... జిల్లాలో 9300 ఎకరాల్లో పంటనష్టం జరిగినట్లు ప్రాథమికంగా అంచనా వేయడం జరిగిందన్నారు. 6,400 ఎకరాల్లో వరి, 1,200 ఎకరాల్లో మామిడి, 1,600 ఎకరాల్లో కూరగాయల పంట నష్టం జరిగిందని చెప్పారు. సర్వే నెంబర్ల వారీగా రైతులు ఇష్ట పోయిన వివరాలను వ్యవసాయ, ఉద్యానవన అధికారులు క్షేత్ర స్థాయిలో అంచనా వేస్తున్నారని తెలిపారు. నష్ట పరిహారం కోసం ప్రభుత్వానికి పూర్తి నివేదిక ఇస్తామని వివరించారు..

## రూ. 400 కోసం మహిళ దారుణ హత్య..



**సిద్దిపేట పవర్ ; హత్యకు** గురైన ఓ మహిళ మిస్టరీని పోలీసులు చాకచక్యంగా చేధించారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను తూప్రాన్ డీఎస్పీ వెంకట్‌రెడ్డి, సీఐ జాన్‌రెడ్డి, ఎస్సై లింగంలతో కలిసి జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్ శుక్రవారం నర్సాపూర్ పీఎస్‌లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి వెల్లడించారు.
ఎస్పీ ఉదయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. నర్సాపూర్ మండలం మూసాపేట్ గ్రామం జయరాం తాండాకు చెందిన మెగావత్ భుజాలి(52) గత నెల 25వ తేదిన అదృశ్యమైందని పోలీస్ స్టేషన్‌లో కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ నెల 3వ తేదీన నర్సాపూర్ మున్సిపాలిటీలోని మెదక్ మార్గంలో గల డంపింగ్ యార్డ్ చెట్ల పొదల్లో కుళ్ళిన స్థితిలో ఓ మహిళ మృతదేహం ఉందని సమాచారం అందుకున్నారు. ఇక అక్కడికి చేరుకుని డెడ్‌బాడీని పరిశీలించగా.. మృతురాలిని భుజాలిగా నిర్ధారించారు. ఈ హత్య కేసు విచారణలో భాగంగా సీసీ కెమెరాలను పరిశీలించగా ఓ వ్యక్తి మృతురాలిని ఆటోలో తీసుకొని వెళ్తుండడం గమనించారు. పాత నేరస్థుడైన మహబూబ్‌నగర్ జిల్లా అయ్యవారిపల్లి తండాకు చెందిన కేతావత్ గోపాల్ ఫోటోతో సరిపోవడంతో నిందితుడి కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయగా వారం రోజుల తర్వాత గోపాల్ చిక్కడంతో అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని ఒప్పుకున్నాడు. 2023లో గుమ్మడిదల పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళను అత్యచేసిన కేసులో గోపాల్ జైలుకు వెళ్ళాడు. వారం రోజుల క్రితం జైలు నుండి వచ్చిన గోపాల్ కల్లు కంపౌండ్‌లో మెగావత్ భుజాలిని కూలీ పని ఉంది.. వెయ్యి రూపాయలు ఇస్తానని నమ్మబలికాడు. ఆమెను ఆటోలో నర్సాపూర్ మున్సిపాలిటీ సమీపంలోని డంపుయార్డు పక్కన గల చెట్ల పొదల్లోకి తీసుకెళ్లి జాకెట్‌తో గొంతుకు చుట్టు హతమార్చి ఆమె వద్ద గల రూ.400 తీసుకెళ్లాడు. గతంలో కూడా గోపాల్‌పై పలు కేసులు ఉన్నాయని ఎస్పీ ఉదయ్‌కుమార్ వెల్లడించారు. నిందితుడిని రిమాండ్‌కు తరలించడం జరిగిందని తెలిపారు.